# UN official calls on Joshi

STATE BUREAU
Hyderabad

Chief Secretary S K Joshi on Wednesday assured all support from the State government to the activities taken up by the 'United Nations Procurement Division' in Telangana. The UN Procurement Division does business with vendors from all over the world and works actively for enhancing its sources of supply from developing countries. It also provides expert procurement services and business advise at the UN Headquarters. The UN Procurement Division Officer Bruno Maboja who called on the Chief Secretary in the day explained to him the services being provided by it.

He requested Maboja to provide publicity to its services so that businessmen from Telangana would be benefited.

## *SK JOSHI MEETS UN PROCUREMENT OFFICER*

Chief Secretary SK Joshi has requested United Nations Procurement officer Bruno Maboja to ensure that the opportunities available through United Nations Procurement are given to Telangana businessmen and traders

newindianexpress.com



సచివాలయంలో సీఎస్ జోషితో సమావేశమైన యూఎన్ ప్రొక్యూర్‌మెంట్ అధికారి బ్రోనో మబోజా

# ఐక్యరాజ్యసమితిలో వాణిజ్య అవకాశాలు

- అవగాహన కల్పించేందుకు వెండర్లతో నేడు సదస్సు
- సీఎస్ జోషిని కలిసిన యూఎన్ ప్రొక్యూర్‌మెంట్ అధికారి బ్రోనో మబోజా

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఐక్యరాజ్యసమితిలో వాణిజ్య అవకాశాలు ఉన్నాయని యునైటెడ్ నేషన్స్ ప్రొక్యూర్‌మెంట్ అధికారి బ్రోనో మబోజా చెప్పారు. బుధవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఎస్కే జోషితో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూఎన్‌లో ఉన్న వాణిజ్య అవకాశాలపై అవగాహన కలిగించడానికి ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ అండ్ ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్టీఏపీసీసీఐ), తెలంగాణ ప్రభుత్వ సహకారంతో గురువారం వెండర్లతో సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. యూఎన్‌లో వాణిజ్య అవకాశాలను ఇక్కడి పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకొనేలా ప్రోత్సహిస్తామని సీఎస్‌కు వివరించారు. హైదరాబాద్‌లో సదస్సు నిర్వహించడం అభినందనీయమని సీఎస్ అన్నారు. ఐటీసీ, ఫార్మా, రియల్‌ఎస్టేట్, ఎలక్ట్రికల్, ఆఫీస్ ఎక్విప్‌మెంట్, ట్రైనింగ్ అండ్ కన్సల్టెన్సీ, ఫుడ్ తదితర రంగాల్లో ఉన్న అవకాశాలను ఇక్కడి వాణిజ్యవేత్తలు పొందేలా ప్రచారం చేపట్టాలన్నారు. ఎఫ్టీఏపీసీసీఐ సీఈవో ఖ్యాతిఅమోల్ నర్వానె పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
Thu, 14 February 2019
https://epaper.ntnews.com/c/36698731

# వాణిజ్యవేత్తల అవకాశాలను ప్రచారం చేయండి: సీఎస్

సాక్షి, హైదరాబాద్: యునైటెడ్ నేషన్స్ ప్రొక్యూర్‌మెంట్ డివిజన్ ద్వారావివిధ యూఎన్ సంస్థలకు ఐసీటీ, ఫార్మా, రియల్ ఎస్టేట్, ఎలక్ట్రికల్, పవర్, ఆఫీస్ ఎక్విప్‌మెంట్, ట్రైనింగ్ అండ్ కన్సల్టెన్సీ, ఇంజనీరింగ్ సర్వీసెస్, ఫుడ్ వంటి రంగాల్లో ఉన్న అవకాశాలను రాష్ట్ర వాణిజ్యవేత్తలు పొందేలా తగిన ప్రచారాన్ని నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) ఎస్‌కే జోషి అన్నారు. బుధవారం సీఎస్‌తో సమావేశమైన యునైటెడ్ నేషన్స్ ప్రొక్యూర్‌మెంట్ ఆఫీసర్ బ్రోనో మనోజా పెట్టుబడులకు సంబంధించి తమ ప్రతిపాదనలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వాణిజ్య, పారిశ్రామికవేత్తలు, యునైటెడ్ నేషనల్ ప్రొక్యూర్‌మెంట్ డివిజన్‌కు సంబంధించిన అవకాశాలను పొందటానికి సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని, వాటికి సంబంధించి పెట్టుబడిదారులకు సరైన అవగాహనను కల్పిస్తామన్నారు.

సాక్షి
SAKSHI TELUGU DAILY
Thu, 14 February 2019
https://epaper.sakshi.com/c

# పారిశ్రామికవేత్తలకు సహకారం: ఎస్‌కే జోషి

హైదరాబాద్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని వాణిజ్యవేత్తలు, పారిశ్రామికవేత్తలు ఐక్యరాజ్యసమితి సేకరణ విభాగానికి (యునైటెడ్ నేషన్స్ ప్రొక్యూర్‌మెంట్ డివిజన్) సంబంధించిన వాణిజ్య అవకాశాలను పొందటానికి ప్రభుత్వం సహకరిస్తుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషి చెప్పారు. వారికి అవగాహన కల్పించాలని ఐరాస ప్రతినిధులకు సూచించారు. ఐరాస సేకరణ విభాగం అధికారి బ్రోనే మబోజా బుధవారం సచివాలయంలో సీఎస్‌ను కలిశారు. ఐసీటీ, ఫార్మా, రియల్‌ఎస్టేట్, ఎలక్ట్రికల్/పవర్, ఆఫీస్ ఎక్విప్‌మెంట్, ట్రైనింగ్ అండ్ కన్సల్టెన్సీ, ఇంజనీరింగ్ సర్వీసెస్, ఫుడ్ వంటి రంగాల్లో ఐరాస సేకరణ విభాగం ద్వారా ఉన్న అవకాశాలను తెలంగాణ వాణిజ్యవేత్తలు పొందేలా అవగాహన కల్పించాలని సీఎస్ చెప్పారు. హైదరాబాద్ సదస్సులో హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయాలని, వివరాలతో హ్యాండ్‌బుక్‌ను అందజేయాలని కోరారు. బ్రోనే మబోజా మాట్లాడుతూ.. ఐరాసలో వాణిజ్య అవకాశాలపై అవగాహన కల్పించటానికి తాను మొదటిసారి పర్యటిస్తున్నానన్నారు. వాణిజ్యపరంగా చాలా అవకాశాలు ఉన్నాయని, తెలంగాణ పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహిస్తామని చెప్పారు.

ఆంధ్రజ్యోతి Thu, 14 February 2019
https://epaper.andhrajyothy.com/c/366

# ఐరాసలో వాణిజ్య అవకాశాలపై అవగాహన కల్పించండి

● ఐరాస ప్రొక్యూర్‌మెంట్ అధికారితో సీఎస్ జోషి



**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** వాణిజ్య, పారిశ్రామికవేత్తలు ఐక్యరాజ్య సమితి (ఐరాస) ప్రొక్యూర్‌మెంట్ డివిజన్‌కు సంబంధించిన వాణిజ్య అవకాశాలు పొందేందుకు అవసరమైన సహాయ, సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని, తమ వారికి సరైన అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్‌కే జోషి కోరారు. ఐరాస ప్రొక్యూర్‌మెంట్ ఆఫీసర్ బ్రోనో మబోజా, ఎఫ్‌ట్యాప్సీ సీఈవో ఖ్యాతి అమోల్ నర్వానే బుధవారం సచివాలయంలో సీఎస్‌ను కలిశారు. ఐరాస ప్రొక్యూర్‌మెంట్ డివిజన్ ద్వారా వివిధ ఐరాస సంస్థలకు ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ, ఫార్మా, రియల్ ఎస్టేట్, ఎలక్ట్రిక్, పవర్, ఆఫీక్ ఎక్విప్‌మెంట్ ట్రైనింగ్ అండ్ కన్సల్టెన్సీ, ఇంజనీరింగ్ సర్వీసెస్, ఫుడ్ తదితర రంగాల్లో ఉన్న అవకాశాలను తెలంగాణ వాణిజ్యవేత్తలు పొందేలా తగు ప్రచారాన్ని నిర్వహించాలని ఆయన కోరారు.ఐరాస వాణిజ్య అవకాశాలపై హైదరాబాద్‌లో సదస్సు నిర్వహించడం అభినందనీయమని, వాణిజ్యవేత్తలకు అవసరమైన సూచనలు, సలహాలు అందించాలని, హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేయాలని, వివరాలతో కూడిన హ్యాండ్‌బుక్‌ను అందించాలని జోషి వారిని కోరారు. తెలంగాణ వాణిజ్య వేత్తలు ప్రపంచ వ్యాప్తంగా పని చేస్తున్నా రని, వారికి ఇదొక మంచి అవకాశమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు నాయకత్వంతో రాష్ట్రం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతోందని, టీ-హబ్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ సందర్శించాలని వారిని కోరారు. అనంతరం బ్రోనో మబోజా మాట్లాడుతూ, ఐరాసలో వాణిజ్య అవకాశాలపై అవగాహన కల్పించేందుకు తాను మొదటిసారి పర్యటిస్తున్నానని చెప్పారు. వాణిజ్య పరంగా చాలా అవకాశాలు ఉన్నాయని, తెలంగాణ పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహిస్తామని చెప్పారు.

ఐరాసలో వాణిజ్య అవకాశాలను పొందేందుకు ఎలా సంప్రదించాలో తెలుపుతామని చెప్పారు. ఎఫ్‌ట్యాప్సీ సహకారంతో వెండర్లతో గురువారం ఒక సదస్సు నిర్వహిస్తున్నామని, వాణిజ్యవేత్తలకు అవసరమైన సూచనలు, సలహాలు ఇస్తామన్నారు. వచ్చే మూడేళ్ళలో మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేస్తామని బ్రోనో చెప్పారు.

ఆంధ్రప్రభ
Thu, 14 February 2019
epaper.prabhanews.com/c/36698340

### యునైటెడ్ నేషన్స్ వాణిజ్య అవకాశాలపై

# హైదరాబాద్‌లో సెమినార్ నిర్వహించడం అభినందనీయం : ఎస్‌కె జోషి

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** తెలంగాణాలోని వాణిజ్య పారిశ్రామికవేత్తలు, యునైటెడ్ నేషన్స్ ప్రొక్యూర్‌మెంట్ డివిజన్‌కు సంబంధించిన వాణిజ్య అవకాశాలను పొందటానికి అవసరమైన సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని, వారికి సరైన అవగాహనను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.కె. జోషి కోరారు. బుధవారం సచివాలయంలో యునైటెడ్ నేషన్స్ ప్రొకూర్‌మెంట్ ఆఫీసర్ బ్రోన మబోజా సిఎస్‌ను కలిసారు. యునైటెడ్ నేషన్స్ ప్రొకూ ్యర్‌మెంట్ డివిజన్ ద్వారా వివిధ యుఎన్ సంస్థలకు ఐసిటి, ఫార్మా, రియల్ ఎస్టేట్, ఎలక్ట్రికల్/పవర్, ఆఫీస్ ఎక్విప్‌మెంట్, ట్రెనింగ్ అండ్ కన్సల్టెన్సీ, ఇంజనీరింగ్ సర్వీసెస్, ఫుడ్ వంటి తదితర రంగాలలో ఉన్న అవకాశాలను తెలంగాణ వాణిజ్య వేత్తలు పొందేలా తగు ప్రచారాన్ని నిర్వహించాలని సిఎస్ వారిని కోరారు.

యునైటెడ్ నేషన్స్ వాణిజ్య అవకాశాలపై హైదరాబాద్‌లో సెమినార్ నిర్వహించడం అభినంద నీయమని, వాణిజ్యవేత్తలకు అవసరమైన సూచనలు, సలహాలు అందించాలని, హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయాలని, వివరాలతో



బుధవారం సచివాలయంలో సిఎస్‌ను కలిసిన బ్రోన మబోజా

కూడిన హ్యాండ్ బుక్‌ను అందజేయాలని సిఎస వారిని కోరారు. తెలంగాణ వాణిజ్యవేత్తలు ప్రపంచ వ్యాప్తంగా పనిచేస్తున్నారని, వారికి ఇదొక మంచి అవకాశమని సిఎస్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని టి-హబ్, ఫైనాన్సియల్ డిస్ట్రిక్ సందర్శించాలని సిఎస్ వారిని కోరారు. యునైటెడ్ నేషన్స్ ప్రొక్యూర్‌మెంట్ అధికారి బ్రోనో మబోజా మాట్లాడుతూ యునైటెడ్ నేషన్స్‌లో వాణిజ్య అవకాశాలపై అవగాహన కల్పించటానికి తాను మొదటిసారి పర్యటిస్తున్నానని సిఎస్‌కు వివరించారు. వాణిజ్యపరంగా చాలా అవకాశాలు ఉన్నాయని, తెలంగాణ పారిశ్రామికవేత్తలు సద్వినియోగపరుచుకునేలా ప్రోత్సహిస్తామని అన్నారు. యుఎన్‌లో వాణిజ్య అవకాశాలను పొందటానికి ఏవిధంగా అప్రోచ్ కావాలో తెలుపుతామని అన్నారు. ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ అండ్ ఏపి చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ తెలంగాణ ప్రభుత్వం సహకారంతో వెండర్లతో గురువారం సెమినార్ నిర్వహిస్తున్నామని, వాణిజ్యవేత్తలకు అవసరమైన సూచనలు, సలహాలు ఇస్తామన్నారు. వచ్చే మూడు సంవత్సరాలలో మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేస్తామని సిఎస్‌కు వివరించారు. హైదరాబాద్ అద్భుతమైన నగరమని మొదటి సారి పర్యటిస్తున్నామని ఈ సందర్భంగా సిఎస్‌కు తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ అండ్ ఏపి చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సిఈఓ, ఖ్యాతి అమోల్ నరావానేలు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

# రాష్ట్ర పారిశ్రామికవేత్తలు ప్రపంచ స్థాయికి ఎదగాలి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జోషి
- సీఎస్‌తో యూఎన్ వస్తు సేకరణ విభాగాధికారి భేటీ

ఈనాడు, హైదరాబాద్: ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణలోని వాణిజ్య, పారిశ్రామికవేత్తలు ప్రపంచస్థాయికి ఎదగాలని, దేశవిదేశాలకు ఎగుమతులు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి చెప్పారు. ఐక్యరాజ్యసమితి (ఐరాస) వస్తు సేకరణ (ప్రొక్యూర్‌మెంట్) విభాగానికి కావాల్సిన ఎగుమతి, వాణిజ్య సేవల అవకాశాలను పొందాలని సూచించారు. ఐరాస వస్తు సేకరణ విభాగం అధికారి బ్రూనోమటోజా బుధవారం సచివాలయంలో సీఎస్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఐరాస వస్తుసేకరణ విభాగం నిర్వహణ, తెలంగాణ పారిశ్రామికవేత్తలకు అవకాశాల గురించి చర్చించారు. తమ విభాగం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఐరాస సంస్థలకు ఆహారం, ఔషధాలు, కంప్యూటర్లు, ఐటీ, విద్యుత్, కార్యాలయ, నిర్మాణ సామగ్రి పంపిణీ, సేవలు శిక్షణ వంటి వాటికి వాణిజ్య, పారిశ్రామికవేత్తలను వినియోగించుకుంటామని తెలిపారు. సంస్థ నిర్వహించే టెండర్లలో వారు పాల్గొని వస్తురవాణా, సేవలు అందించవచ్చని తెలిపారు. తెలంగాణ నుంచి అతి తక్కువ మంది తమ వద్ద పేర్లు నమోదు చేసుకున్నారని మటోజా వివరించారు. తమ విభాగం గురించి హైదరాబాద్‌లో గురువారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని, తెలంగాణ పారిశ్రామికవేత్తలకు అవసరమైన సమాచారం అందిస్తామని వెల్లడించారు.

Date : 14/02/2019 EditionName : GREATER HYDERABAD PageNo : Page 06

# వాణిజ్య అవకాశాలపై అవగాహన కల్పించండి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి

**హైదరాబాద్, వెలుగు:** ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థల్లో రాష్ట్ర పారిశ్రామికవేత్తలు వాణిజ్య అవకాశాలను అందిపుచ్చుకునేలా అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి యూఎన్ ప్రొక్యూర్‌మెంట్ ఆఫీసర్ బ్రూనో మబోజాను కోరారు. బుధవారం ఆయన సచివాలయంలో సీఎస్‌ను కలిశారు. ఐసీటీ, ఫార్మా, రియల్ ఎస్టేట్, ఎలక్ట్రికల్, పవర్, ఆఫీస్ ఎక్విప్‌మెంట్, ట్రైనింగ్ అండ్ కన్సల్టెన్సీ, ఇంజినీరింగ్ సర్వీసెస్, ఫుడ్ తదితర రంగాల్లో ఇక్కడి వ్యాపారవేత్తలు అవకాశాలు పొందేలా ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు. యూఎన్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు. అందుబాటులో ఉన్న వ్యాపార, వాణిజ్య అవకాశాలపై సమగ్ర సమాచారంతో హ్యాండ్‌బుక్ రూపొందించాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కోరారు. బ్రూనో మబోజా మాట్లాడుతూ, వాణిజ్య అవకాశాలపై తెలంగాణ పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పిస్తామని, ఇందుకోసం ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ, ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో వెండర్లతో సెమినార్ నిర్వహిస్తామని చెప్పారు. రానున్న మూడేళ్లలో మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేస్తామన్నారు.

వెలుగు
Thu, 14 February 2019
epaper.v6velugu.com/c/36713591

# రాష్ట్ర వాణిజ్య అవకాశాలకు...

# ఐక్యరాజ్యసమితి అండదండలు

- సీఎస్ ఎస్‌కే జోషి



**విజయక్రాంతి, హైదరాబాద్:** తెలంగాణలోని వాణిజ్య, పారిశ్రామికవేత్తలు, యూనైటెడ్ నేషన్స్ ప్రొక్యూర్ మెంట్ డివిజన్‌కు సంబంధించిన వాణిజ్య అవకాశాలను పొందటానికి అవసరమైన సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని, వారికి సరైన అవగాహనను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.కె.జోషి కోరారు. బుధవారం సచివాలయంలో యునైటెడ్ నేషన్స్ ప్రొక్యూర్ మెంట్ ఆఫీసర్ బ్రూనో మాబోజా సి.యస్ ను కలిసారు. యునైటెడ్ నేషన్స్ ప్రొక్యూర్ మెంట్ డివిజన్ ద్వారా వివిధ యూనైటెడ్ నేషన్స్ సంస్థలకు, ఫార్మా, రియల్ ఎస్టేట్, ఎలక్ట్రికల్ పవర్, ఆఫీస్ ఎక్విప్ మెంట్, ట్రైనింగ్ అండ్ కన్సల్ టెన్సీ, ఇంజనీరింగ్ సర్వీసెస్, ఫుడ్ వంటి తదితర రంగాలలో ఉన్న అవకాశాలను తెలంగాణ వాణిజ్యవేత్తలు పొందేలా తగు ప్రచారాన్ని నిర్వహించాలని సి.యస్ వారిని కోరారు. యూనైటెడ్ నేషన్స్ వాణిజ్య అవకాశాలపై హైదరాబాద్ లో సెమినార్ నిర్వహించడం అభినందనీయమని, వాణిజ్యవేత్తలకు అవసరమైన సూచనలు, సలహాలు అందించాలని, హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయాలని, వివరాలతో కూడిన హాండ్ బుక్ ను అందజేయాలని సీయస్ వారిని కోరారు. తెలంగాణ వాణిజ్యవేత్తలు ప్రపంచ వ్యాప్తంగా పనిచేస్తున్నారని, వారికి ఇదొక మంచి అవకాశమని సీయస్ అన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారి నాయకత్వంలో రాష్ట్రం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని టీహబ్, ఆర్థిక జిల్లా సందర్శించాలని సీయస్ వారిని కోరారు. సెమినార్ అనంతరం వివరాలను ఇవ్వాలని కోరారు.

యూనైటెడ్ నేషన్స్ ప్రొక్యూర్ మెంట్ అధికారి బ్రోనో మబోజా మాట్లాడుతూ యూనైటెడ్ నేషన్స్‌లో వాణిజ్య అవకాశాలపై అవగాహన కల్పించటానికి తాను మొదటిసారి పర్యటిస్తున్నానని సీయస్‌కు వివరించారు. వాణిజ్యపరంగా చాలా అవకాశాలు ఉన్నాయని, తెలంగాణ పారిశ్రామికవేత్తలు సద్వినియోగపరుచుకోనేలా ప్రోత్సహిస్తామని అన్నారు. యూఎన్‌లో వాణిజ్య అవకాశాలను పొందటానికి ఏవిధంగా అప్రోచ్ కావాలో తెలుపుతామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో వెండర్లతో గురువారం సెమినార్ నిర్వహిస్తున్నామని, వాణిజ్యవేత్తలకు అవసరమైన సూచనలు, సలహాలు ఇస్తామన్నారు. వచ్చే 3 ఏళ్ళలో మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేస్తామని సి.యస్ కు వివరించారు. హైదారాబాద్ అద్భుతమైన నగరమని, మొదటిసారి పర్యటిస్తున్నామని ఈ సందర్భంగా సీఎస్‌కు తెలిపారు.